ఆటో.. ఎటో..!





నగరంలో ఆటోల సంఖ్య నానాటికీ అధికమవుతోంది. చిన్నజాగా కనిపించినా రోడ్లపైనే ఆటోస్టాండ్లను విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారు. నగరంలోని వివిధ కూడళ్లు, జనసంచార ప్రాంతాల్లో ఇష్టానుసారంగా రోడ్లపైనే నిలుపుతూ ట్రాఫిక్ స్తంభించడానికి కారణమవుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్ల వద్ద వీటి కారణంగా ట్రాఫిక్ తరచూ నిలిచిపోతోంది. ఈ తరుణంలో బస్టాండ్ల నుంచి బస్సులు బయటకొచ్చే సమయాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరోవైపు కనీస వయస్సు లేని వారు సైతం ఆటోలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. దీనిపై రవాణా, పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– నెల్లూరు(క్రైమ్)



ఆర్టీసీ మెయిన్, ఆత్మకూరు బస్టాండ్ల వద్ద నడిరోడ్డుపై ఆటోలు

ప్రాణసంకటంగా ఫ్లెక్సీలు



మినీబైపాస్‌లోని ఫ్లయ్‌ఓవర్‌పై కొందరు ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు వాహనదారులకు ప్రాణసంకటంగా మారాయి. నిబంధనలకు విరుద్ధంగా దీనిపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. గాలులకు ఇవి ఫ్లయ్‌ఓవర్‌పై కూలి వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు



క్లుప్తంగా

ఘనంగా ప్రమాణ స్వీకారం



నెల్లూరు(బృందావనం): ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోని నెల్లూరు రోటరీ ఆడిటోరియంలో రోటరీ క్లబ్ నెల్లూరు సౌత్, రోటరీ క్లబ్ నెల్లూరు అవెన్యూస్, రోటరీ క్లబ్ నెల్లూరు శక్తి కార్యవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రోటరీ డిస్ట్రిక్ట్ – 3160 సింహపురి జోన్ – 1 అసిస్టెంట్ గవర్నర్‌గా కొండా శేఖర్‌రెడ్డిని నియమించారు. ఈయనతో పాటు మూడు క్లబ్‌లకు సంబంధించిన అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీహరి, మల్లికాబేగం, సుమంకిత, పావనిరెడ్డి, కృష్ణచైతన్య, కళాకృష్ణస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. నెల్లూరు డీటీసీ చందర్, నందకుమార్, దొడ్ల భరత్‌కుమార్‌రెడ్డి, వొమ్మిన నాగసతీష్‌బాబు, డాక్టర్ ఎంబేటి శ్రీకాంత్, యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



నెల్లూరు (టౌన్): నగరంలోని చిన్నబాలయ్యనగర్‌లో గల మున్సిపల్ హైస్కూల్లో పదో తరగతి చదివిన నలుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఈ క్రమంలో పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జయసాయినాగేంద్ర, హరి వెంకటతరుణ్, ప్రజ్ఞశ్రీ, రాణిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జాస్మినమ్మ మాట్లాడారు. 2023 – 24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 581 మార్కులను పొర్ధు సాధించారని చెప్పారు.

చేనేత, హస్త కళా ప్రదర్శనకు విశేషాదరణ



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళా ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తోందని కళా సంస్కృతి చేనేత, హస్తకళా సంస్థ నిర్వాహకుడు లక్ష్మణ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత, హస్త కళాకారులు తమ ఉత్పత్తులతో ఎన్నో స్టాళ్లను ఏర్పాటు చేశారని తెలిపారు. పోచంపల్లి, మంగళగిరి, కొండపల్లి, గద్వాల్, చీరాల, వరంగల్‌తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చీరలు, ఖాదీ వస్త్రాలు, బెడ్‌షీట్స్, డ్రస్ మెటీరియల్స్ తదితరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

ఎన్నికలపై అవగాహన



నెల్లూరు (టౌన్): మాగుంట లేఅవుట్లోని విశ్వసాయి – ఎస్సార్కే స్కూల్లో ఎన్నికలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రఘురామ్ మాట్లాడారు. సమకాలీన రాజకీయాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఎన్నికల ప్రక్రియ, ఓటు వినియోగంపై అవగాహన కల్పించడమే కార్యక్రమ ఉద్దేశమన్నారు. స్కూల్ చైర్మన్ సత్యనారాయణ, డైరెక్టర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటు ధరల్లో నిత్యావసర సరుకులు

పొదలకూరు: పౌరసరఫరా శాఖ ద్వారా మార్కెట్లలో ప్రజలకు అందుబాటులో నిత్యావసర సరుకులను ఉంచుతామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని రైతుబజార్‌లో తక్కువ ధరకు బియ్యం, కందిపప్పులను ప్రజలకు అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో నిలిచిపోయిన పథకాలను పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట నెల్లూరు ఆర్డీఓ ఎ.మలోల, తహసీల్దార్ శివకృష్ణ, మార్కెట్ ఏడీ అనితాకుమారి, నాయకులు వెంకటరత్నంనాయుడు, భాస్కర్‌రెడ్డి, మస్తాన్‌బాబు, మల్లికార్జున్‌నాయుడు, బక్కయ్యనాయుడు తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నెల్లూరు(అర్బన్): డెంగీ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య సూచించారు. డెంగీ మాసోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని కుక్కలగుంట, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో తనిఖీలను జిల్లా మలేరియా నివారణాధికారి హుస్సేనమ్మతో కలిసి శుక్రవారం చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కాలువలను శుభ్రం చేయాలని సచివాలయ శానిటరీ కార్యదర్శికి సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్త పడితే సీజనల్ వ్యాధులు రావన్నారు. సహాయాధికారి నాగార్జునరావు, కోటమిట్ట పట్టణ ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ నవీన్‌కృష్ణ, శామ్యూల్ బాబు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న పెంచలయ్య తదితరులు

21న చండీహోమం

నెల్లూరు(బృందావనం): ఆషాఢ పౌర్ణమిని పురస్కరించుకొని మూలాపేటలోని శంకరమఠం ప్రాంగణంలో గల కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో చండీహోమాన్ని ఈ నెల 21న నిర్వహించనున్నామని మఠం నిర్వాహకులు కొర్రపాటి నందకిషోర్, ఉషాకుమారి దంపతులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనాలనుకునే వారు 96528 60264, 99499 18358 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నిత్యావసరాల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నెల్లూరు సిటీ: ఫతేఖాన్‌పేట సమీపంలోని రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకుల కొనుగోలు కేంద్రాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆర్డీఓ మలోల శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కందిపప్పు, బియ్యాన్ని మార్కెట్ ధరల కంటే తక్కువగా అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని వివరించారు. మాజీ మేయర్ భానుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వేదపరిషత్ వార్షికోత్సవం నేడు

నెల్లూరు(బృందావనం): వేదాయపాళెం సమీపంలోని త్యాగరాజస్వామి మందిరంలో అరుణ, రుద్రపారాయణాలు, స్వస్తివాచనం తదితరాలను శనివారం నిర్వహించనున్నామని నెల్లూరు మండల వేదపరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు చతుర్వేదుల శ్రీరామ్మూర్తి, యనమండ్ర నాగదేవీప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు మండల వేదపరిషత్‌ను స్థాపించి 76 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కార్యక్రమాలను నిర్వహించనున్నామని చెప్పారు. వేదాలను నేర్చుకుంటున్న విద్యార్థులకు పరీక్షను నిర్వహించి బహుమతులను అందజేయనున్నామని పేర్కొన్నారు. వివరాలకు 94914 80391, 94401 64423 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

దాస్ పైలాను అరెస్ట్ చేయాలని వినతి

నెల్లూరు(బృందావనం): అద్వైతమతాన్ని అనుసరించే పౌరోహిత బ్రాహ్మణులను కించపరుస్తూ.. బ్రాహ్మణ మహిళలను ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడిన పార్వతీపురానికి చెందిన దాస్ పైలాను తక్షణమే అరెస్ట్ చేయాలని అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ శాఖ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ రాళ్లపల్లి కిషోర్ శర్మ, గౌరవ సలహాదారులు బాలసుబ్రహ్మణ్యం, సుధాకర్, జిల్లా అధ్యక్షుడు మాధవాచార్యులు శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు.

మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్

నెల్లూరు (టౌన్): రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మెగా డీఎస్సీని వెంటనే ప్రకటించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ డిమాండ్ చేశారు. నగరంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలను విలీనం చేయడం ద్వారా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్కువవుతాయని చెప్పారు. దీని వల్ల బీఈడీ, టీటీసీ చేసిన వారు ఇబ్బందులు పడతారని తెలిపారు.



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నేతలు

రహదారి భద్రతపై అవగాహన



నెల్లూరు(టౌన్): రహదారి భద్రత, హెల్మెట్ ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని జిల్లా రవాణా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి వాణి మాట్లాడారు. బైక్ నడిపే సమయాల్లో హెల్మెట్‌ను ప్రతి ఒక్కరూ విధిగా ధరించాలని సూచించారు. అతి వేగం, డ్రంకెన్ డ్రైవింగ్, ఫోన్లో మాట్లాడుతూ వాహనాలను నడపడం తదితర కారణాలతో ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు మందు పిచికారీ

నెల్లూరు(అర్బన్): నగరంలోని మన్సూర్‌నగర్‌లో వ్యక్తికి మలేరియా రావడంతో వైద్యశాఖకు చెందిన మలేరియా అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ ప్రాంతంలోని దాదాపు 250 ఇళ్ల పరిధిలో దోమల నివారణకు మలాథియాన్‌ను శుక్రవారం పిచికారీ చేశారు. మలేరియా సోకకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మలేరియా నివారణ సహాయాధికారి నాగార్జునరావు, శ్యామ్‌సన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని వినతి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సమస్యలను పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యూఈఈయూ) నేతలు కోరారు. ఈ మేరకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతలు శుక్రవారం అందజేశారు. అమరావతిలోని సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నేతలు నాయబ్ రసూల్, వెంకటేశ్వరరావు, పెంచలప్రసాద్, కోశాధికారి రాజు, ఎస్పీడీసీఎల్ డిస్కమ్ అధ్యక్షుడు శివశంకర్, శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగసుబ్బయ్య, సురేంద్రబాబు, నాగమల్లయ్య, రసూల్, సునీల్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

నెల్లూరు(క్రైమ్): ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటనపై నార్త్ ట్రాఫిక్ పోలీసులు కేసును శుక్రవారం నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. కోవూరులోని గుమ్మళ్లదిబ్బకు చెందిన కిరీటి (21) పోతిరెడ్డిపాళెంలోని ఇటుకబట్టీల్లో కూలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్‌లో ఇటుకుల లోడ్‌ను సంతపేటకు ఈ నెల ఏడో తేదీ రాత్రి తీసుకొచ్చారు. అనంతరం బయల్దేరగా, సాలుచింతల షుగర్ ఫ్యాక్టరీ సమీపంలోకి వచ్చేసరికి ట్రాక్టర్ తొట్టిపై కూర్చొని ఉన్న కిరిటీ అదుపుతప్పి రోడ్డుపై పడ్డారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన్ను చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. నార్త్ ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డస్ట్ బిన్ల వితరణ

నెల్లూరు సిటీ: నగరంలోని ఆర్డీఓ కార్యాలయంలో స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని బీపీసీఎల్ కృష్ణపట్నం – హైదరాబాద్ పైప్‌లైన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదే ప్రాంగణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం నెల్లూరు, కావలి డివిజన్ల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయాలకు డస్ట్ బిన్లను అందజేశారు. ఆర్డీఓ మలోల, ప్రాజెక్ట్‌కు చెందిన ఉమారాణి, కెప్టెన్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



మర్యాదపూర్వకంగా..

నెల్లూరు(దర్గామిట్ట): కలెక్టర్ ఆనంద్‌ను విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. విజయ డెయిరీ ఎండీ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

➡ కలెక్టర్ ఆనంద్‌ను డీవీఎంసీ మాజీ సభ్యుడు కొప్పోల రఘు, యానాదుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పెంచలయ్య, మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ కృపాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ సమస్యలను ఆయనకు తెలియజేశారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛమిస్తూ..

భక్తులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

నెల్లూరు(బృందావనం): నగరంలోని బారాషహీద్ దర్గాలో నిర్వహించనున్న రొట్టెల పండగకు సర్వం సిద్ధమైందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అన్ని చర్యలు చేపట్టామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. రొట్టెల పండగకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మేయర్ భానుశ్రీ, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, దర్గా ఉత్సవ కమిటీ చైర్మన్ ఖాదర్‌బాషా తదితరులతో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. సమీ హుస్సేనీ, షంషుద్దీన్, సాబీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లపై చర్చిస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

వీల్‌చైర్ అందజేత

నెల్లూరు(అర్బన్): మద్రాస్ బస్టాండ్ సమీపంలోని ఎమ్మెస్సార్ స్పాస్టిక్స్ సెంటర్‌కు రూ.12 వేల విలువైన క్వాడ్రి వీల్ చైర్‌ను దగ్గుబాటి సురేష్ శుక్రవారం అందజేశారు. సీఏ పరీక్ష పాసైన సందర్భాన్ని పురస్కరించుకొని దీన్ని ఇచ్చారు. రెడ్‌క్రాస్ సొసైటీ చార్టెడ్ అకౌంటెంట్ చలపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ప్రిన్సిపల్ గుర్నాథరావు, రెడ్‌క్రాస్ కోశాధికారి సురేష్‌కుమార్ జైన్, ఎమ్సీ సభ్యులు రంగయ్యనాయుడు, దాసరి రాజేంద్రప్రసాద్, జనార్దన్‌రాజు, సెంటర్ కో కన్వీనర్ బలరామయ్యనాయుడు, సెక్రటరీ మస్తానయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని పలు సబ్‌స్టేషన్లలో మరమ్మతులను చేపట్టనున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల్లో శనివారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని నెల్లూరు టౌన్ ఈఈ సోమశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

➡ ఎంజీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని సుజాతమ్మ కాలనీ, జేవీఆర్ కాలనీ, ఆదర్శ్‌నగర్, బషీర్‌నగర్, ఎల్‌ఐసీ కార్యాలయం, జిల్లా జడ్జి బంగ్లా, బెజవాడ ఓబుల్‌రెడ్డినగర్, బ్రహ్మానందపురం, నీలగిరిసంఘం, కేవీఆర్ పెట్రోల్ బంక్, బట్వాడిపాళెం, బారాషహీద్ దర్గా, అంబేడ్కర్‌నగర్, దర్గామిట్ట పోస్టాఫీస్, ఎంజీబీ మాల్ ఎదురుగా గల ప్రాంతాల్లో సరఫరా ఉండదని చెప్పారు.

➡ తెలుగుగంగ సబ్‌స్టేషన్ పరిధిలోని వెంగళరావు నగర్, ఏ, బీ, సీ బ్లాక్‌లు తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు.

➡ ఇరుగాళమ్మ సబ్‌స్టేషన్ పరిధిలోని రాజాగారివీధి, పల్లెమిట్ట, చాముండివారితోట, శాంతినగర్, బట్వాడిపాళెం సెంటర్, పరమేశ్వరినగర్, సాయికృష్ణనగర్, శివగిరికాలనీ, పార్లుకట్ట, పుత్తా ఎస్టేట్స్ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

➡ సరస్వతీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని సరస్వతీనగర్, రామ్‌నగర్, కొండాయపాళెం గేట్, టెక్కేమిట్ట, క్రాంతినగర్ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని తెలిపారు.

➡ బీవీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మాగుంట లేఅవుట్, లెక్చరర్స్ కాలనీ, కింగ్స్ కోర్టు అవెన్యూ, రవీంద్రనగర్, వనంతోపు, ఉమ్మారెడ్డిగుంట తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని వివరించారు.

➡ ఏకేనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఏపీ టూరిజం హోటల్, విద్యుత్ భవన్, చంద్రమౌళీనగర్‌లో ఒకటి నుంచి 13వ వీధి వరకు, పోలీస్ కాలనీ, సింహపురి కాలనీ, పోస్టల్ కాలనీ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని చెప్పారు.

➡ వెంకటేశ్వరపురం సబ్‌స్టేషన్లోని వెంకటేశ్వరపురం, గాంధీ గిరిజన కాలనీ, టిడ్కో గృహ సముదాయం తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

➡ రైతుబజార్ సబ్‌స్టేషన్ పరిధిలోని బోడిగాడితోట, శ్రీనివాసనగర్, సత్యనారాయణపురం, లక్ష్మీపురం, వీవర్స్‌కాలనీ, శెట్టిగుంటరోడ్డు తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు.

➡ రేబాల ఆస్పత్రి సబ్‌స్టేషన్లోని ఉస్మాన్‌సాహెబ్‌పేట, ఎన్టీఆర్ లేఅవుట్, విజయగోపాలపురం తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని చెప్పారు.

➡ రామ్మూర్తినగర్ సబ్‌స్టేషన్లోని జేమ్స్ గార్డెన్, వెంకట్రామపురం, ఆత్మకూరు బస్టాండ్ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని వివరించారు.

➡ హరనాథపురం సబ్‌స్టేషన్ పరిధిలో గల హరనాథపురం, ఎక్స్‌టెన్షన్ ఏరియా తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని తెలిపారు.

➡ రాజేంద్రనగర్ సబ్‌స్టేషన్లోని మనుమసిద్ధినగర్, రంగనాథ సబ్‌స్టేషన్ పరిధిలో గల గోపురంవీధి, రంగనాయకులపేట, బుజ్జమ్మరేవు, ఉప్పరపాళెం, ఇసుకడొంక,

గురుతోట, కపాడిపాళెం, సంతపేట తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని చెప్పారు.

➡ డీఆర్డీఏ సబ్‌స్టేషన్లోని సండే మార్కెట్, పొగతోట, బృందావనం, ట్రంక్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నెల్లూరు(అర్బన్): బుజబుజనెల్లూరులోని 33 / 11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా శనివారం ఉండదని ఏఈ రాజబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబేడ్కర్‌నగర్, కళాకారుల కాలనీ, శివాజీనగర్, గొల్లపాళెం, నాగమ్మ కాలనీ, భగత్‌సింగ్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని చెప్పారు.